**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 94 గురువారం, జూలై 4, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2

## 'లోక్‌సభ' ఓటమితో బీఆర్ఎస్ దిష్టి పోయింది: కేసీఆర్



గజ్వేల్: కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌కు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం(జులై3) ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో తనను కలిసిన మేడ్చల్, నల్గొండ జిల్లాల కార్యకర్తలనుద్దేశించి కేసీఆర్ మాట్లాడారు. 'బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో ఇటీవల లోక్‌సభ ఎన్నికల ఓటమితో దిష్టి తీసినట్టయింది. తిరిగి పునరుత్తేజంతో ప్రజాదరణను కూడగట్టాలి. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు ఓటేసి పొరపాటు చేశామని నాలిక కరుసుకుంటున్నరు. బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణసమాజాం కోరుకుంటోంది. కేసీఆర్ మీద ద్వేషంతో ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ మీద ప్రజలు తిరగబడే రోజు త్వరలోనే వస్తుంది'అని కేసీఆర్ అన్నారు.

## మిషన్ భగీరథ ప్రకటనలు బోగస్ వేనా?

తాగునీరు అందడం లేదనిమీ శాఖనుంచే ప్రతిపాదనలు ఇస్తారేం?

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నలు

ఇంటింటి సర్వే నివేదికలు స్థానిక ఎమ్మెల్యేలకు ఇవ్వాలని సూచన

రికార్డుల్లో మిషన్ భగీరథ సరఫరాగా చూపిస్తున్నారు: కోమటిరెడ్డి



2లో



## సమస్యలు తీరుస్తా... కానీ కాస్త సమయం ఇవ్వండి: పవన్ కల్యాణ్

కోటగుమ్మం రైల్వే జంక్షన్ బాధ్యతను తాను తీసుకుంటున్నానని వెల్లడి


పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు వెల్లడి

అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా: పవన్ కల్యాణ్

2లో

## మళ్లీ ఉచిత ఇసుక విధానం

### ::: చంద్రబాబు కీలక నిర్ణయం



ఈ నెల 8వ తేదీ నుంచి అమలు చేయాలని దాదాపు నిర్ణయం

ఉచిత ఇసుక పంపిణీకి విధివిధానాలు తయారు చేస్తున్నట్లు మంత్రి వెల్లడి

ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుక ఇవ్వాలని నిర్ణయించినట్లు కొల్లు రవీంద్ర వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి తేవాలని దాదాపు నిర్ణయించారు. ఐదేళ్ల క్రితం నాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఉచిత ఇసుక పంపిణీ పథకాన్ని ఇప్పుడు తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ముఖ్యమంత్రి ఆదేశాలు

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కె.కేశవరావు

ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకున్న కేకే

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కేకే

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే

బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. రాజ్యసభ సభ్యుడు, తెలంగాణకు చెందిన కీలక నేత కె.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. ఖర్గే... ఆయనకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సచివాలయానికి ఉద్యోగులు ఆలస్యంగా రావడమా?

ఆర్ అండ్ బీ శాఖలో మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీ



2లో



## టెట్, మెగా డీఎస్సీ పరీక్షలపై విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్!

మెగా డీఎస్సీకి సమయం కోరుతూ అభ్యర్థుల నుంచి వినతులు

స్పందించి... విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్

పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయమివ్వాలని ప్రభుత్వం నిర్ణయం

# సచివాలయానికి ఉద్యోగులు ఆలస్యంగా రావడమా?

## ఆర్ అండ్ బీ శాఖలో మంత్రి కోమటిరెడ్డి ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్: రాష్ట్రానికి గుండెకాయలాంటి సచివాలయానికి కొంత మంది ఉద్యోగులు ఆలస్యంగా రావడం భావ్యం కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసహనం వ్యక్తంచేశారు. మీరే ఇలా వస్తే జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు మీరిచ్చే సందేశం ఏంటని ప్రశ్నించారు. బుధవారం సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన పేషీని, సెక్షన్లను మంత్రి తనిఖీ చేశారు. ఆ సమయంలో 50% ఉద్యోగులు కూడా ఆఫీసులకు రాకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. గత పదేళ్లుగా మంత్రులను, ముఖ్యమంత్రులను కలిసే అవకాశం లేక ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రజలు మాకు ఎన్ని వినతులిచ్చినా, పరిష్కరించాల్సింది ఉద్యోగులేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని, సచివాలయానికి ఉద్యోగులు ఇంత ఆలస్యంగా రావడం భావ్యం కాదని హెచ్చరించారు. సమయానికి ఆఫీసుకు వచ్చిన ఉద్యోగు ల కుర్చీల వద్దకు వెళ్లి అభినందించిన మంత్రి.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒక రిద్దరు ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య పరి స్థితి బాగాలేద ని చెప్పగా.. వారితో కోమటిరెడ్డి మాట్లాడారు. మంత్రి తమ సెక్షన్‌కు రావడం మూలంగా సమస్యలు చెప్పుకునే అవకాశం దొరి కిందని ఉద్యోగులు ఆనందం వ్యక్తంచేశారు.

# మళ్లీ ఉచిత ఇసుక విధానం

జారీ చేశారు. ఈ పథకానికి సంబంధించి కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి.. ఆ కమిటీ ఆధ్వర్యంలో లోడింగ్, రవాణా చార్జీలను నిర్ణయించనున్నారు.

**ఇసుక పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు: కొల్లు రవీంద్ర**

ఇసుక విధానంతో ఐదేళ్ళుగా పేద ప్రజలను దోచుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఉచిత ఇసుక పంపిణీకి విధివిధానాలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇసుక నిల్వ కేంద్రాలపై దృష్టి సారిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుక ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకుందని ఆరోపించారు. ఇసుక పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వర్షాలు పడినా ఇసుక పంపిణీకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీలో సాంకేతిక సమస్యలు రాకుండా చూసుకుంటామన్నారు



# సమస్యలు తీరుస్తా... కానీ కాస్త సమయం ఇవ్వండి: పవన్ కల్యాణ్

**కోటగుమ్మం రైల్వే జంక్షన్**

**బాధ్యతను తాను తీసుకుంటున్నానని వెల్లడి**

**పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి**

**ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు వెల్లడి**

**అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా: పవన్ కల్యాణ్**

ఎన్నో సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తున్నారని... వాటిని తీరుస్తానని... కానీ కాస్త సమయం ఇవ్వండని జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. అన్ని హామీలను క్రమంగా నెరవేరుస్తామన్నారు. తాగునీరు, సాగు, విద్య, వైద్యం, ఉపాధి హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రోడ్ల సమస్యలనూ త్వరలో పరిష్కరిస్తామని... కానీ కాస్త సమయం కావాలన్నారు. కోటగుమ్మం రైల్వే జంక్షన్ బాధ్యతను తాను తీసుకుంటున్నానని... ఎవరిని కదిలించాలో చెప్పండి... ఢిల్లీకి వెళ్లి ఎవరితో మాట్లాడాలో చెప్పండి... తీసుకువచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఉద్యోగాలు లేవని... నీళ్లు రాలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రతి హామీ తనకు గుర్తుందన్నారు. ఉప్పాడ తీరం కోత సమస్యకు పరిష్కారం చూపిస్తూ టూరిజంను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అందమైన కోస్టల్ రోడ్డును నిర్మిస్తామని వెల్లడించారు. పిఠాపురంలో సెరీకల్చర్ (పట్టు పరిశ్రమ)ను అభివృద్ధి చేస్తామని, గొల్లప్రోలులో ఉద్యానపంటల కోసం శీతల గిడ్డంగులు నిర్మిస్తామన్నారు. ఏ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లినా కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందిస్తున్నట్లు చెప్పారు. పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి తాను ప్రత్యేక సిబ్బందిని నియమించానన్నారు. వారు ఏ వినతులనైనా స్వీకరిస్తారని తెలిపారు. ఉపాధి, వైద్యం, శాంతిభద్రతల సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. పిఠాపురంలోని శ్రీపాద వల్లభుడి సాక్షిగా చెబుతున్నాను... మీకు రుణపడి ఉంటానని ప్రజలను ఉద్దేశించి అన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా తనలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ఈ అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు.

# రేపు ప్రమాణం చేయనున్న అమృత్‌పాల్



చండీగఢ్/అమృత్‌సర్: విచారణ ఖైదీగా అస్సాం జైలులో గడుపుతున్న ఖలిస్తానీ ప్రచారకుడు, సిక్కు వేర్పాటువాది అమృత్‌పాల్ సింగ్ జూలై ఐదో తేదీన పార్లమెంట్ సభ్యునిగా ప్రమాణంచేయనున్నారు. 'వారిస్ పంజాబ్ దే' అధినేత అయిన అమృత్‌పాల్ ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పంజాబ్ నుంచి గెలిచారు. ఖదూర్ సాహిబ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి దాదాపు 2లక్షల భారీ మెజారిటీతో గెల్చిన విషయం తెల్సిందే. జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టయి అస్సాంలోని దిబ్రూగఢ్ జైలులో అమృత్‌పాల్ విచారణ ఖైదీగా ఉన్నారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలంతా ప్రమాణంచేసేనాటికి ఈయనకు పెరోల్ లభించలేదు. తాజాగా జూలై 5వ తేదీ నుంచి నాలుగురోజులపాటు పెరోల్ దొరికింది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రైవేట్ ఛాంబర్‌లో ఈయనతో ఎంపీగా ప్రమాణంచేయిస్తారని ఫరీద్‌కోట్ స్వతంత్ర ఎంపీ సరబ్‌జీత్ సింగ్ ఖల్సా బుధవారం వెల్లడించారు.

# మిషన్ భగీరథ ప్రకటనలు బోగస్‌వేనా?



హైదరాబాద్: 'మిషన్ భగీరథ పథకం కింద అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతోందని సర్పంచుల సంతకాలతో గతంలో అసెంబ్లీలో ప్రకటించడం బోగస్ అని భావించాలా'అని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. రాష్టంలో నీటి ఎద్దడి లేదని ఆనాడు ప్రకటనతో పాటు, ఈ మేరకు గతంలో కేంద్రానికి నివేదిక పంపడం వంటి అంశాలపై ప్రశ్నించారు. 'రాష్ట్రంలోని 23,824 ఆవాసాలకు 1,156 ఆవాసాల్లో 50 శాతం నీళ్లు ఇవ్వగలుగుతున్నామని, ఆలేరు, భువనగిరి, నల్లగొండ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందడం లేదని, నిధులు కావాలని మీ శాఖ నుంచే ఫైల్ రావడం ఏమిటీ?'అని అధికారులను డిప్యూటీ సీఎం నిలదీశారు. బుధవారం సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయా అంశాలు చర్చకు వచ్చాయి. ఈ పథకం కింద తాగునీటి సరఫరాపై ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే ఎప్పుడు పూర్తవుతుందని భట్టి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తికాగానే రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలకు ఆ నివేదికలు అందజేసి... తాగునీరు అందుతుందన్న విషయాన్ని వారి ద్వారా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. రూ.42 వేల కోట్లు ఖర్చు చేసినా ఇంకా తాగునీటి ఎద్దడి ఉండటం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మున్సిపాలిటీలకు హైదరాబాద్ మెట్రో నుంచి తాగునీటిని సరఫరా చేస్తుండగా, ఆయా మున్సిపాలిటీలు మిషన్ భగీరథ కింద మంచినీరు సరఫరా చేస్తున్నట్టు రికార్డుల్లో ఎందుకు చూపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ప్రశ్నించారు.

**కా ర్మికుల జీతాలు పెండింగ్‌లో ఎందుకు?**

ఈ పథకం కింద పనిచేస్తున్న సిబ్బంది జీతాలు నెలల తరబడి ఎందుకు పెండింగ్‌లో ఉంటున్నాయని అధికారులను భట్టి ప్రశ్నించారు. 'ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా కా ర్మికుల వేతనాలు ఉంటున్నాయి, రూ.8 వేల నుంచి రూ.13 వేల వరకు అందుతున్నట్టు నాకు సమాచారం ఉంది. ప్రభుత్వం అందిస్తున్న వేతనాల నిధుల్లో ఎక్కువ మొత్తం ఏజెన్సీలు కట్ చేసుకుని భగీరథ కార్మికులకు తక్కువ జీతాలు ఇస్తున్నారు. దీనిపై సమీక్ష చేయాలి'అని అధికారులను ఆదేశించారు. భగీరథ కా ర్మికులకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకంగా వేతనాలు ఉండేలా ఫిక్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మెంబర్ సెక్రటరీ, టీఎస్ ఫైనాన్స్ కమిషన్ స్మిత సబర్వాల్, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.



# టెట్, మెగా డీఎస్సీ పరీక్షలపై విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్!

**మెగా డీఎస్సీకి సమయం కోరుతూ అభ్యర్థుల నుంచి వినతులు**

**స్పందించి... విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్**

**పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయమివ్వాలని ప్రభుత్వం నిర్ణయం**

టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సమయం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అభ్యర్థుల విజ్ఞప్తితో పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం ఇవ్వాలని ప్రభుత్వం అభిప్రాయపడింది. ఈ మేరకు టెట్ పరీక్షకు 90 రోజులు, డీఎస్సీకి 90 రోజుల సమయం ఇచ్చింది. సమయం కోరుతూ అభ్యర్థుల నుంచి అత్యధిక వినతులు రావడంతో మంత్రి నారా లోకేశ్ స్పందించారు. విద్యాశాఖ అధికారులతో సమీక్షించి నిర్ణయం ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మొత్తం ప్రక్రియను 6 నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన వారికి కూడా మెగా డీఎస్సీ రాసేందుకు అవకాశం ఇవ్వనుంది.

# డ్రోన్ల ద్వారా దోమలను కనిపెడదాం

## అధికారులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు



అమరావతి: 'దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను డ్రోన్‌ల ద్వారా గుర్తించి, ఆ ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా మందు పిచికారి చేసి.. వాటిని చంపేసే వ్యవస్థను 2019కి ముందు ఉపయోగించాం. మళ్లీ అదే వ్యవస్థను తీసుకు వచ్చి డ్రోన్‌లతో దోమలను చంపేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో బుధవారం వైద్య, ఆరోగ్య శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకున్న చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాష్ట్రంలో 60 డయేరియా కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం 6 గ్రామాల్లో 35 డయేరియా యాక్టివ్ కేసులు ఉన్నట్టు తెలిపారు. తొమ్మిది మంది డయేరియాతో చనిపోయారన్నారు. ఈ నేపథ్యంలో సీఎం మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల నియంత్రణకు 2014 నుంచి 2019 మధ్య అనుసరించిన విధానాలను మళ్లీ అనుసరించాలని వైద్య, ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. దోమల నియంత్రణకు అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో కలుషిత తాగునీరు, పారిశుధ్య లోపం, దోమల నివారణకు చర్యలు తీసుకోక పోవడం వల్లే ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. రక్షిత తాగునీరు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల బారినపడే వారి సంఖ్య అధికంగా ఉంటుందని, వారిపై వైద్య, ఆరోగ్య శాఖ మరింత దృష్టి పెట్టాలని సూచించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడితే మాత్రం ఉపేక్షించబోనన్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో మూడు శాఖలు సమన్వయంతో పని చేయాలని, అప్పుడే ఫలితాలు వస్తాయన్నారు. శాఖల మంత్రులు, అధికారులు దీనిపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, సత్యకుమార్ యాదవ్, మూడు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఇప్పుడు సమయం లేదు మళ్లీ వింటా..**

రాష్ట్రంలో త్వరలో వైద్య విద్యా కోర్సుల ప్రవేశాల ప్రక్రియ మొదలుకానుంది. ఈ నేపథ్యంలో ఫీజులు ఖరారు చేయడంతో పాటు, కొత్త వైద్య కళాశాలల్లో తరగతుల ప్రారంభం, ఇతర అంశాల్లో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఈ అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రయత్నించగా ప్రస్తుతం సమయం లేదని, మళ్లీ వింటానని చంద్రబాబు చెప్పినట్టు తెలిసింది. ఈ విద్యా సంవత్సరం నుంచి పులివెందుల, ఆదోని, మార్కాపురం, ఆదోని, పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించాల్సి ఉంది. ఈ తరుణంలో ఆయా వైద్య కళాశాలలకు ఎన్ఎంసీ నుంచి అనుమతులు రాబట్టడంతో పాటు, తరగతులు ప్రారంభించడానికి వీలుగా ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా వసతులు కల్పించాల్సి ఉంది. ఇదిలా ఉండగా అమరావతిపై శ్వేత పత్రం విడుదల చేసిన సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా దోమలు అధికంగా ఉన్న 20 వేల ప్రాంతాలను గుర్తించామన్నారు. ఆ ప్రాంతాల్లో డ్రోన్‌లతో మందును పిచికారి చేస్తూ దోమలు లేని ప్రాంతాలను సున్నాకు తీసుకుని రావాలని ప్రణాళిక రచించామని చెప్పారు.

# ప్రశాంతంగా మణిపూర్

**రాజ్యసభలో ప్రధాని వ్యాఖ్యలు కాంగ్రెస్‌పై మరోసారి నిప్పులు**

**ఏడాదైనా మణిపూర్‌కు ఎందుకు వెళ్లలేదని విపక్షాల మండిపాటు..**

**సభ నుంచి వాకౌట్.. సభను అవమానించాయి: చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్**



న్యూఢిల్లీ: విపక్షాల విమర్శల నేపథ్యంలో మణిపూర్ హింసాకాండపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు బుధవారం ప్రధాని బదులిచ్చారు. రెండు గంటలపాటు సాగిన ప్రసంగంలో మణిపూర్ అంశంపై వివరంగా మాట్లాడారు. అక్కడ హింస క్రమంగా తగ్గుముఖం పడుతోందన్నారు. "మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. విద్యా సంస్థలతో పాటు వ్యాపార సంస్థలు కూడా దాదాపుగా తెరుచుకుంటున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలను సంపూర్ణంగా పునరుద్ధరించేందుకు కేంద్రం అన్ని చర్యలూ చేపడుతోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంతో అన్నివిధాలా కలిసి పని చేస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్‌లో పలు రోజుల పాటు ఉండి మరీ పరిస్థితిని చక్కదిద్దేందుకు కృషి చేశారు. హింసాకాండకు సంబంధించి ఇప్పటిదాకా 500 మందికి పైగా అరెస్టయ్యారు. 11 వేల పై చిలుకు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి" అని వివరించారు. మణిపూర్ హింసపై గత సమావేశాల సందర్భంగా రాజ్యసభలో తాను సుదీర్ఘంగా మాట్లాడానని ప్రధాని గుర్తు చేశారు. "మణిపూర్ ఇప్పుడు వరదలతో సతమతమవుతోంది. కనుక ఈ అంశంపై విపక్షాలు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి. పరిస్థితిని చక్కదిద్దేందుకు మాతో కలిసి రావాలి" అని కోరారు. కానీ మోదీ వ్యాఖ్యలతో విపక్షాలు సంతృప్తి చెందలేదు.



# పాలనపై విసిగిపోయిన ప్రజలు

**::: ఎమ్మెల్యే హరీశ్‌రావు**

దుబ్బాక: కేవలం ఏడు నెలల్లోనే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో విసుగు వచ్చి0దని.. ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పాలన ఎక్కువ రోజులుండదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో బుధవారం జరిగిన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో నిధుల్లేక గ్రామపంచాయతీలు మురికి కూపాలుగా మారాయని విమర్శించారు. అభివృద్ధి శూన్యమని, నేరాల సంఖ్య పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇ చ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందన్నారు. రైతుబంధు, పెన్షన్ పెంపు, మహిళలకు గృహజ్యోతి, నిరుద్యోగభృతితో పాటు ఒక్క పథకానికి కూడా దిక్కులేదని పేర్కొన్నారు. ఓపిక పట్టండి.. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ నుంచి ఎవ రు పోయినా ఏం కాదని స్పష్టం చేశారు. బలమైన పునాది ఉన్న బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుని అధికారంలోకి వస్తుందని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

**గిరిజన ఎమ్మెల్యేపై కేసు దుర్మార్గం**

హైదరాబాద్: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మిపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. ప్రొటోకాల్ పాటించకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించినందుకు గిరిజన మహిళా ఎమ్మెల్యేపై కేసు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు.

# విష జ్వరాలు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

**దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**భద్రాద్రి జిల్లాలో ప్రతి గు డాలలో తండాలలో గ్రామాలలో ఎమర్జెన్సీ హెల్త్ క్యాంపులు పెట్టి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి**

**తెలంగాణ గిరిజన సమాఖ్య (టీజీఎస్) భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్-**



కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ బుధవారము భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కేంద్రం శేషగిరి భవనంలో తెలంగాణ గిరిజన సమైక్య సమితి సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఈ వర్షాకాలం లో జ్వరాలు విష జ్వరాలు ప్రభల కుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని ప్రత్యేకంగా దోమల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణ మార్పులతో దోమల విజృంభణ చేస్తున్నాయని అన్నారు. జూన్ నెల నుండి కురిసే వానలు రైతులకు ఆనందాన్ని కలిగిస్తాయి. ఎందుకంటే ఖరీఫ్ సీజన్లో విత్తనాలు విత్తుకునేందుకు ఆ వానలు ఉపయోగపడతాయి. కానీ మండు వేసవిలో వర్షాలు పడితే ? ఫిబ్రవరి మార్చ్ నెలలో కృషి వర్షాల కారణంగా దోమలు విజృంభించి మలేరియా వ్యాప్తికి దుహదపడతాయి. నిలువ ఉండే నీటిలో దోమలు గుడ్లు పెడతాయి వీటిని ఆ దశలోనే నిర్మించలేదు క్రిమిసహకారాలు పిచ్చకారి చేస్తుంటారు అయినప్పటికీ దోమలు సైరా విహారాన్ని పూర్తిగా అరికట్టలేకపోతున్నామని తెలిపారు.జిల్లావ్యాప్తంగా ప్రతి గుడాలలో తండాలలో గ్రామాలలో ఎమర్జెన్సీ హెల్త్ క్యాంపులు పెట్టి ఏజెన్సీ భద్రాద్రి జిల్లా ప్రజలను సీజనల్ వర్షాకాలవిష జ్వరాల నుండి కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రాంచందర్ నాయక్, ఎక్స్ సర్పంచ్ గుగులోతు నగేష్, ఎంపిటిసి మూడు గణేష్, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు బానోతు బాలాజీ నాయక్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఆర్టీసీ ఆర్ఎంఓ కు వినతి పత్రం ఇచ్చారు

ఎల్కతుర్తి జులై 3 జనసముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి బస్సుల ద్వారా మోడల్ స్కూలుకు వచ్చే విద్యార్థులు, స్కూల్ సమీపంలోని మెయిన్ రోడ్ వద్ద (ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ మార్గమధ్యలో) వెయిట్ చేయవలసి వస్తుంది. ఆ సమయంలో వర్షం వచ్చిన, ఎండ తీవ్రత ఉన్న బస్సు వచ్చే వరకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం రోడ్డు ప్రక్కన ఉన్న చెట్ల క్రిందకు వెళ్లవలసి వస్తుంది, భారీగా కురిసే వర్షానికి చెట్ల కొమ్మలు విరిగి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ వర్షానికి విద్యార్థుల బ్యాగులు, పుస్తకాలు సైతం తడుస్తున్నాయి. దయచేసి ఈ సమస్యను అర్థం చేసుకొని, విద్యార్థుల సౌకర్యార్థం, వారి రక్షణ కొరకు మెయిన్ రోడ్డు ప్రక్కన "మినీ బస్సు షెల్టర్"మరియు "రిక్వెస్ట్ బస్ స్టాప్"ను ఏర్పాటు చేయగలరని సంబంధిత అధికారిని కలిసి ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ వినతి పత్రం ఇచ్చి, విజ్ఞప్తి చేశాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్ , ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు మరియు సుమన్, %ఙూఖ% రీజనల్ ఇన్చార్జి పూరెల్ల విష్ణు, మరియు ఆదిత్యారామ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విరమణ కాదు... విస్తరణకు పునాది

**ఎంపీటీసీల పదవీ విరమణ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్**





జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 3: (కోహెడ ప్రసాదరావు) ప్రజా ప్రతినిధులు తాము ఎన్నికైన పదవి కాలపరిమితి ముగిసిన తర్వాత పదవీ విరమణ చేసినా, తిరిగి అది మరో మెట్టుకు పునాది కావాలని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిషత్ కార్యాలయములో బుధవారం రోజున ఎంపీటీసీల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరగగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కుల కీర్తి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటు అయిన సంస్థలలో పదవీ విరమణ తప్పనిసరి అని అయితే ప్రజాక్షేత్రంలో సేవలందించేవారు ఈ విరమణ మరొక మెట్టుగా ఎంచుకొని ఎదిగి ప్రజాసేవలో పాల్గొనేందుకు నాందిగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ఎంపీటీసీలు తాము చేసిన అభివృద్ధి పనులకు దీటుగా మరింత ప్రజాసేవ చేసేందుకు ఉన్నత పదవులు అధిష్టించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లో విమర్శలు హేతుబద్ధంగా ఉండాలని దానికి ఒక హద్దు ఉంటుందని, అదే మితిమీరి పోరాదని అన్నారు. రాజకీయ నాయకుల మధ్యన విమర్శలు, వాదోపవాదాలు ఎంతగా జరిగిన తిరిగి అవి కలిసే దారి ఒకటి ఉండే విధంగా ఉండాలని .తన రాజకీయ గురువు అయిన మాజీ ఎంపీ చొక్కా రావు పలుమార్లు తమతో చెప్పుతుండేవారని గుర్తు చేశారు. కానీ నేడు రాజకీయ నేతల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు దిగజారిపోయినాయని ఆవేదన చెందారు. తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సందర్భంలో పార్లమెంటులో ఎంతగా విమర్శలు ప్రతి విమర్శలు జరిగి తీవ్ర స్థాయికి వెళ్లిన తిరిగి సభ్యులు సెంట్రల్ హాల్లో కలిసి ఛాయా తాగి పలకరించుకునే వారమని గుర్తు చేశారు. రాజకీయ నేతల మధ్య అభివృద్ధి విషయంలో పోటీ ఉండాలి తప్ప ద్వేషం ఉండకూడదని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని నిధుల కోసం హక్కుల కోసం చేసిన పనుల డబ్బు విడుదల కోసం గవర్నర్ కలిసి మొరపెట్టుకోవాల్సిన దుస్థితి తల ఎత్తిందని గుర్తు చేశారు. చట్టసభల ద్వారా కేటాయించబడిన నిధులను స్థానిక సంస్థలు ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయిలో అభివృద్ధిపరిచేలా పనిచేయాలని ఆయన సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం అన్య రంగాలలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఇరిగేషన్ ఆర్ అండ్ బి వంటి ముఖ్య శాఖల అధికారులతో తొలుతగా తాను సమావేశాలు ఏర్పాటు చేసి మంచినీటి సదుపాయం నిమిత్తం 110 సెగ్మెంట్లలో 8 కోట్ల రూపాయలను మంజూరీ తెప్పించామని అలాగే పాఠశాలలో కనీస వసతుల కల్పనకు కృషి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన మేరకు ఎస్సీ ఎస్టీ గ్రూపులకు సంబంధించిన నాలుగు పాఠశాలలను ఒకే దగ్గర నిర్మించేందుకు గాని తంగళ్ళపల్లిలో 25 ఎకరాల భూమిని సేకరించినట్లు ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో సైతం నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, పదేళ్లు పనిచేసిన గత శాసనసభ్యులను పార్టీ వేరైనా అభివృద్ధి కోసం తగిన సూచనలు ఇమ్మని తాను స్వయంగా ఫోన్ చేసి కోరుతున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న ఎంపీటీసీలు సహితం తప గ్రామాల పరిధిలో ఆయా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వివరించారు. అంతకముందు వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పై సమీక్షా సమయంలో ఎంఈఓ అందుబాటులో లేకపోవడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరి ఎంఈఓ కు వివరణ కోరుతూ లేఖ పంపించాలని దానిపై తీసుకున్న చర్యలను తనకు తెలపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నట్టేల మందు పంపిణీలో నిర్లక్ష్యం ఎందుకు జరిగిందని నిలదీశారు రోడ్ల విస్తరణ పనులు ఎందుకు సాగటం లేదని అధికారులను ప్రశ్నించారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారి తో పని చేయాలని అప్పుడే ప్రజల మన్నలను పొందుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అనంతరం ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పిటిసి నాగరాజు శ్యామల, మండల పరిషత్ లోని ఎంపీటీసీ లను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువా కప్పి సన్మానించారు. ఇక ఈ సమావేశంలో ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పిటిసి నాగరాజు శ్యామల, ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ కే సురేఖ, ఏసీపి వాసాల సతీష్, ఎస్సై తిరుపతి, వైద్యాధికారి నిమ్రా, వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల ఆవరనలో గడ్డి పిచ్చి మొక్కలు తొలగించాలి

**ఎంపీడివోకు వినతిపత్రం అందచేసిన బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొంతిసారపు సంపత్**

చొప్పదండి రూరల్(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో ఆదర్శ పాఠశాల ఆవరనంలో గల మైదానంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గడ్డి మరియు పిచ్చి మొక్కలు పెరుతున్నందున ఆప్రదేశంలో విషపురుగులు, పాములు సంచరిస్తున్నందున విద్యార్థులకు క్రీడలకు ఇబ్బందికంగా మారి భయందోలనకు గురికావడం జరుగుతుంది కావున ఈజీఎస్ పనుల ద్వారా చదును చేయవలసిందిగా స్థానిక ఎంపీడివో గారికీ వినతిపత్రం పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొంతిసారపు సంపత్, బీజేపీ నాయకులు రాము, కుమార్, మహేష్, అశోక్, సతీష్, రవి, వేణు, టింకు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ హుస్నాబాద్ మండలాలను కరీంనగర్ లో కలపాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఖమ్మం స్వరూప వెంకటేశం విజ్ఞాపన పత్రం**



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 3:( కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లాలోని కోహెడ - హుస్నాబాద్ మండలాలు తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించినట్లు కోహెడ ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం తెలిపారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున జరిగిన ఎంపిటిసిల వీడ్కోలు సమావేశానికి హాజరైన స్థానిక శాసన సభ్యులు ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి విజ్ఞాపన పత్రం అందజేసి మంత్రి ని శాలువతో వారు సన్మానించారు.కోహెడ - వేంకటేశ్వరపల్లి - ధర్మసాగర్ పల్లి గ్రామాల ఎంపీటీసీ ఖమ్మం స్వరూప, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం స్వరూపవేంకటేశం లు ఈ మేరకు సమర్పించిన విజ్ఞపన పత్రంలో సిద్దిపేట జిల్లాలో కోహెడ, ఉమ్మడి హుస్నాబాద్ మండలాలను కలపడం మూలన ప్రజలకు అధికారులకు జరిగే ఇబ్బందులు నష్టాలను వివరిస్తూ అందులో పేర్కొన్నట్లు తెలిపారు.వీలైనంత తొందరగా కరీంనగర్ జిల్లాలో కోహెడ హుస్నాబాద్ మండలాలను కలపాలని మంత్రి ని కొరగానే తప్పకుండా కరీంనగర్ జిల్లాలో కలుపుతామని మంత్రి చెప్పడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే తమను గెలిపించిన ప్రజలకు ఎంపీటీసీ ఖమ్మం స్వరూప కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో లేకున్నా ప్రజల సమస్యలు వెన్నంటే ముందుంటామని వారు వివరించారు.

## శ్రీ చైతన్య యాజమాన్యం పై క్రిమానల్ కేసులు నమోదు చేయాలి

**టి వి యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్ రెడ్డి..**



ఎల్కతుర్తి జులై 3 జనసముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండలం శివార్ లో ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల నడిపించి తల్లి తండ్రులను అధికారులను మోసం చేసిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు కర్రే శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కర్రే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు, కనీస మౌలిక వసతులు లేకుండా పాఠశాల నడిపిస్తున్నారు అని అన్నారు. అందులో ఫైర్ సేఫ్టీ కూడా లేదు అని అన్నారు ఫైర్ సేఫ్టీ పై కూడా అగ్ని మపాక శాఖ అధికారులకు పిర్యాదు చేస్తాం అని అన్నారు శ్రీ చైతన్య పాఠశాలలో 8 9 10 అడ్మిషన్ పొందిన విద్యార్థుల అడ్మిషన్ ఫీ వెనుక ఇవ్వాలని డిమాండ్ చేశారు..



## కల్వర్టు నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ లో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల (6.50 లక్షలు) నుంచి పైపు కల్వర్టు నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి-2 గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,కాసుల గౌడ్,బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ ఎండి.దస్తగిరి,పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## రెచ్చిపోయిన దొంగలు ట్రాక్టర్ చోరీ

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం ముగ్దంపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు రెచ్చిపోయారు.గ్రామానికి చెందిన పాదం పాండు అనే రైతు వ్యవసాయ క్షేత్రం వద్ద నిలిపి ఉన్న ట్రాక్టర్ దున్నకాల వీల్స్ ను తొలగించి ట్రాక్టర్ ఎత్తుకెళ్లారు.బావి వద్దకు వెళ్లి చూడగా ట్రాక్టర్ కనిపించకపోవడంతో బాధిత రైతు 100కు డయల్ చేశారు.



## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 3 యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గద్దె రవి , యాళ్ల మురళీధర్ రెడ్డి , వార్డు కౌన్సిలర్లు, ఎడ్ల వేణు గోగుల రాజు పరకాల శ్రీనివాస్ రెడ్డి పట్టణ మరియు మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ మండల రైతులు నుండి రైతుబంధు పై సలహాలు సూచనలు

## ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసిన సొసైటీ చైర్మన్.



జన సముద్రం న్యూస్ జులై 3 మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో సొసైటీ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో రైతులు రైతు భరోసా పై సలహాలు సూచనలు వారి అభిప్రాయ సేకరణ సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బయ్యారం మండల రైతులు 5 ఎకరాల రైతులకు రైతుబంధు ఇస్తే బాగుంటుంది అని అభిప్రాయం తెలియపరిచారు రైతులు రైతు భరోసా పై మాట్లాడుతూ పోడు భూములకు కౌలు రైతులకు కూడా కోరుకున్నారు భూమి పట్టాలు లేని వారికి కూడా మ్యానువల్ పానీలు అమలు చేసి రైతు భరోసా అమలు చేయాలని కోరారు అలాగే బయ్యారం మండల రైతులు గుట్టలు చెట్లు రాళ్లు రప్పలు ఉన్న భూముల్లో కూడా రైతుబంధు తీసుకుంటున్నారని ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సర్వే చేయించి రైతుబంధు ఇవ్వకూడదని తెలియజేశారు ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి భూములపై ప్లాట్ల బిజినెస్ చేసుకుంటూ అట్టి భూములపై రైతుబంధు తీసుకుంటున్నారని అలాంటి వారి భూములకు రైతుబంధు ఇవ్వకుండా ఆపివేయాలని కోరుకున్నారు ఇలాంటి వారి వల్ల నిజమైన రైతులు చిన్న సన్నకారు రైతులు చాలా నష్టపోతున్నారని తెలియజేశారు అలాగే ప్రతి ఒక్క రైతుకు క్వింటాకు 500 రూపాయల బోనస్ రైతు బీమా కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ రైతు భరోసా కనీసం 10 ఎకరాల రైతులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు సొసైటీ చైర్మన్ సొసైటీ డైరెక్టర్లు కనీసం 10 ఎకరాల రైతులకు రైతు భరోసా కల్పించాలని కోరుకున్నారు సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎంతో ఉపయోగకరమైన రైతు భరోసా పథకం ఐదు నుంచి పది ఎకరాల వరకే ఉన్న రైతులకు రైతు భరోసా కల్పించాలని కోరుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడిన ముందుండి ఆ సమస్యలను సాల్వ్ చేస్తామని తెలియపరిచారు రైతుల సమస్యలపై మరో మీటింగ్ ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరించుకుందామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కనకయ్య చైర్ పర్సన్ బిందు మహబూబాద్ జిల్లా డిసిఓ వెంకటేశ్వర్లు సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసలయ్య సొసైటీ డైరెక్టర్లు శైలజ రెడ్డి ప్రభాకర్ రెడ్డి చాగలముడి భాస్కర్ ప్రజా ప్రతినిధులు బయ్యారం మండల రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## - అజయ్ ఏబీవిపి కరీంనగర్ విభాగ్ కన్వీనర్

కరీంనగర్(జనసముద్రం న్యూస్):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగరశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న పాఠశాల బుక్స్ సీజ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో మరియు మదర్ తెరిసా పాఠశాలలో మరియు గీత విద్యాలయం పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల కి విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు టై బెల్ట్ యూనిఫామ్ లు అమ్మినందుకు మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా వాటిని సీజ్ చేసి మండల విద్యాధికారి కార్యాలయకి తరలించడం జరిగింది. అలాగే ఈ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తు లాభర్జనే ద్వేయంగా దోచుకుంటున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని అలాగే ఈ పాఠశాలల యొక్క గుర్తింపు రద్దు చేసి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కోరడం జరుగుతుంది అలాగే ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా విద్యా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల




భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది. లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ విష్ణు, జిల్లా ఎస్ఎఫ్డి కన్వీనర్ రాజు నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్ నాయకులు వెంకటేష్, అజయ్, శ్రీనివాస్, మహేష్, శ్రీహరి, మణికంఠ, ఆదర్శ్, అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ పట్టణ కేంద్రంలో లెప్రసి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

## -సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో లెప్రస్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజా సమస్యలపై సిపిఎం యాదాద్రి జిల్లా పోరుబాటలో భాగంగా బుధవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు పాల్గొని మాట్లాడుతూ లెప్రసీ ప్రజలు గత 18 సంవత్సరాల నుండి ఆ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు సరిపోను స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నది.ఆ కాలనీలో కుటుంబాలు చిమ్మ చీకటిలో జీవిస్తున్న సమయంలో పాములు తేళ్లు రావడం వల్ల ఆ కుటుంబ సభ్యులు భయపడుతున్నారు.ఆ కాలనీ చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల రాత్రి సమయంలో దొంగతనాలకు వస్తున్నటువంటి సమయంలో మేము భయభ్రాంతులకు గురవుతున్నాము ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని లెప్రసీ కాలనీ కుటుంబాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు.ఆ కాలనీలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రైమరీ స్కూల్ గానీ హై స్కూల్ బీబీనగర్ చదువుకోవడానికి వెళ్లాలంటే కాలనీ నుండి స్కూలు వరకు దాదాపు రెండు మూడు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లాల్సి నటువంటి పరిస్థితి ఉన్నది.కాలనీలో అంగన్వాడి సెంటర్




ఏర్పాటు చేయాలని చుట్టూ ప్రహరీ గోడ వీధిలైట్లు స్తంభాలు సిసి రోడ్లు డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల మాజీ కార్యదర్శి బండారు శ్రీరాములు ,నాయకులు చంచల సురేందర్,కిమా నాయక్,ఈరముష్టి ఎల్లమ్మ, పందుల సీతమ్మ,కడాల కిషన్ కుమార్,మామిడి రాజేశ్వరి,తొట్ట రజిత ,ప్రవీణ్, కత్తెర చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడిలో మహాజనసభ విజయవంతం

## రైతుల సలహాలు సూచనలను జిల్లా స్థాయి అధికారులకు అందజేస్తాం...

## సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి..

చిగురుమామిడి(జన సముద్రం)మండల కేంద్రంలోని రైతువేదిక బుధవారం నిర్వహించిన (రైతు బంధు) రైతు భరోసా కార్యక్రమంలో రైతులు ఇచ్చిన సలహాలు,సూచనలు, అభిప్రాయాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. చిగురుమామిడి రైతులతో అత్యవసర మహాజన సభ అధికారుల ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు.రైతుల వద్ద నుండి వారి యొక్క విలువైన సమాచారాన్ని సేకరించిన్నట్లు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి,జిల్లా సహకార నోడల్ అధికారి నిర్మల,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రంజిత్ రెడ్డి,డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి,చిట్టుమల్ల శ్రీనివాస్,కూతురు రవీందర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,పోతరవేణి శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి,మాచమళ్ళ లచ్చవ్వ,పేరాల లక్ష్మి ,వ్యవసాయ శాఖ అధికారులు ,రైతులు, సింగిల్ విండో సీఈవో కాటం నర్సయ్య,సంఘ సిబ్బంది, పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలు పాటించాలి



జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 3 ప్రజలు రోడ్డు నియమాలను పాటించాలని జన్నారం మండల సెకండ్ ఎస్ఐ సర్కార్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం జన్నారం మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తా వద్ద ప్రజలకు సైబర్ నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# జూలై 04న దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

## -ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్

దామరచర్ల మండలం.జులై 3.(జనసముద్రం న్యూస్):జూలై నాలుగవ తారీఖున భారత్ బంద్ నీ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ పిలుపునిచ్చారు,మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని పేపర్ లీకులు,స్కాములు,పరీక్షల రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఎర్పాటు చేసిన సిట్ తెల్చిందని లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు,కేవలం గ్రేస్ స్కోర్ కార్డు రద్దు చేసి వారికి పరీక్ష నిర్వహించి దీని నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు.నీట్ పరీక్ష తో పాటు నెట్,నెట్ సిఐఎస్సిఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యా విధానం పట్ల చిత్తశుద్ధి అర్థం అవుతోంది అని అన్నారు,దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.పాఠశాలల మూసివేతను నిరసనగా కెజీ నుండి పిజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు ,మన రాష్ట్రంలో కూడా నీట్ లీకేజీ వల్లన విద్యార్థులు ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడింది అని అత్యున్నత వైద్య విద్య అమ్మకానికి పెట్టారని విమర్శించారు,రాష్ట్రంలో కూడా ప్రైవేట్,కార్పోరేట్ ఫీజులు దందా నియంత్రణ చేయాలని విద్యాసంస్థల బంద్ జయప్రదం చేసి సహకరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల నాయకులు విష్ణు, సాగర్, రాహుల్,మనీ,శ్రీకాంత్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపికైన విద్యార్థులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జూన్ 27 న జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ లో భాగంగా, చొప్పదండి మండలంలోని బాల బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక అయినట్లుగా బుధవారం జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అర్హత సాధించిన చొప్పదండి మండల బాల బాలికలు బి హరి చరణ్, ఎం శ్రావణ్, కే జాన్వి, బి. భువనేశ్వరి. ఈ విద్యార్థులు ఈనెల 9న హాకింపేట హైదరాబాద్ లొ జరిగె రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో పాల్గొనేందుకు ఉదయం 8 గంటలకు అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు వచ్చే ముందు బోనఫైడ్, ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఐదు, జనన ధ్రువీకరణ పత్రం, కులం సర్టిఫికెట్ లను వెంట తీసుకొని రావాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన, రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో అర్హత సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, ప్రధానోపాధ్యాయులు రాజి రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కృష్ణ లు అభినందించారు.




# రైతు భరోసా కార్యక్రమం విజయవంతం : ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ.

జనసముద్రం న్యూస్,పినపాక, జులై 3.

పి ఎస్ ఎస్ పినపాక ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం రైతుల నుండి రైతు భరోసా పై వారి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వం వారికి తెలపమని జిల్లా సహకార అధికారి ఆదేశాలను అనుసరించి బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి పినపాక మండలం లోని రైతులు సంఘ సభ్యులు సుమారు 450 మంది రైతులు వారి అభిప్రాయాలను తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకంగా అధికారులకు అందించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి చైర్మన్ వర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి,ఎంపీపీ గుమ్మడి గాంధీ, పినపాక మండల వ్యవసాయ అధికారి ( ఎంఏఓ ),కరకగూడెం ఏవో చాటర్జీ మానిటరింగ్ ఆఫీసర్ కె . రమేష్ పాలకవర్గ సభ్యులు మద్దం సతీష్,జి సమ్మ య్య,కొమ్మ సత్యనారాయణ,చిట్టిమల్ల వెంకట నర్సు ఉమ్మడి పినపాక మండలం లోని ఏఈఓ లు పిఏసిఎస్ సెక్రటరీ కొంపల్లి సునీల్, రైతులు పాల్గొన్నారు.



# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-వికలాంగులకు ఆరువేల పెన్షన్ అందించాలని హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు.వికలాంగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీ ప్రకారం ఆరువేల పెన్షన్ ఇవ్వాలని ఉపేందర్ అన్నారు.



# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

జన్నారం మండలం విలేకరి, జన సముద్రం న్యూస్, జులై 3మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. బుధవారం సాయంత్రం జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో ఉన్న స్థానిక ఐబి వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెట్లను, ప్రకృతిని, పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మనిషికి భవిష్యత్తు ఉంటుందన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎంపీపీ మాదాడి సరోజన, ఎంపీడీవో శశికళ, డిఆర్డిఏ ఏపీడి దత్తారం, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాసరెడ్డిని సత్కరించిన జర్నలిస్టులు

చిగురుమామిడి(జన సముద్రం)కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ,జడ్పీటీసీ,ఎంపీటీసీల పదవీ విరమణ వేడుకలు సమావేశంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన టీయూడబ్ల్యూజే(ఐజేయు) చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ క్లబ్ కన్వీనర్ పత్తెం రమేష్,కో కన్వీనర్ గాదే రఘునాథ్ రెడ్డి,జిల్లా నాయకులు జేరుపోతుల వెంకటస్వామి,ఎం ప్రకాష్ అలాగే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. జడ్పిటిసి గీకుర్ రవీందర్ ను శాలువా కప్పి మెమొంటో అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్టుల మిత్రులు జేరిపోతుల సదానందం,శేషం నరసింహచార్యులు,బొల్లుమల్ల రాజమౌళి,బొల్లి శ్రీనివాస్,ముడికే కనకయ్య,ఎనగందుల అశోక్,బుల్లి రంజిత్, సోన్నాయిల భరత్,భోజనపల్లి సాయి చరణ్, నాంపల్లి సురేష్,గడ్డం అనిల్ కుమార్ పాల్గొన్నారు



# నేటి సాయంత్రం వరకు దోస్త్ రిజిస్ట్రేషన్లు




జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 3 జూలైరాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలలో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ (డిగ్రీ ఇన్ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ) – 2024 మూడో విడత దరఖాస్తు చేసుకోవడానికి గడువు నేటి సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉంది. జూన్ 26వ తేదీ నుండిమూడో విడతలో దరఖాస్తుకి అవకాశం కల్పించగా.. మంగళవారంతో గడువు ముగియగా..దానిని కాస్త మరో రెండు రోజులు అనగా నేడు (జూలై 4 వరకు) పొడిగించినట్లు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి తెలిపారు. మూడో విడుతలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్ లను ఇవ్వడానికి నేటి సాయంత్రం వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు దరఖాస్తుల పొడిగింపు తేదీలను వినియోగించు కోవాలని సూచించారు. మూడో విడుతల సుమారు 50 వేల మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్ ఇచ్చుకున్నట్లు సమాచారం.కొత్తగా సుమారు మరో 20,000 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. దోస్తు రెండో విడుతలో సుమారు 41,533 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు.సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయ డానికి అవకాశం కల్పించారు.




# అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేశారు: ఎమ్మెల్యే

జన్నారం మండలం విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 3

జన్నారం మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేశారని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. జన్నారం మండల ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన సందర్భంగా బుధవారం మధ్యాహ్నం జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సన్మాన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేశారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, ఎంపీడీవో శశికళ, మండల కో ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవనే పరమౌవదిగా అబివృద్ధి

## - ఎంపిపి చిలుక రవీందర్



చొప్పదండి(జనజముద్రం న్యూస్):ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రజాసేవ నే పరమౌవదిగా పనిచేయటం జరిగిందని చొప్పదండి ఏంపిపి చిలుక రవీందర్ అన్నారు. బుదవారం తన ఐదేళ్ల పదవికాలం ముగిసిన సంధర్భంగా స్థానిక విలేఖర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని వారు ఇచ్చిన అవకాశాన్ని వారిసేవకు పరిపూర్ణంగా వినియేగించటం సంతృప్తి నిచ్చింది న్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏలాంటి అవినీతి లేకుండా చేయటం జరిగిందని చెప్పారు. ఏంపిటిసిలు సర్పంచ్లు అన్ని శాఖల అధికారులు సహాయక సహాకారం మరువలేనిది అన్నారు.ముఖ్యంగా ఎంపిటిసి సభ్యులతో సమన్వయం తో పనిచేశామని ఐదేళ్ల లో అవిశ్వాసం లేకుండా వారి విశ్వాసం చూరగోనడం సంతోషకరమన్నారు. రూ1.10కోట్లా నిదులతో రైతువేదికలు 90లక్షల నిధులతో స్పింకర్లు..హర్టీకల్చర్ ఆద్వర్యంలో 30లక్షలు. వైద్య ఆరోగ్య శాఖ భావన నిర్మాణాలకు 60లక్షలు... పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 18.20కోట్ల నిధులతో అబివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ శాఖ ద్వారా రూ15కోట్లునిదులు మిషన్ బాగిరథ కింద రూ10కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు విద్యా శాఖ ద్వారారూ 2కోట్లు.. వివిధ శాఖల ద్వారా మరో రూ15కోట్ల నిధులతో పనులు చేశామన్నారు వేలాదిమంది కి కోత్తగా పించన్లు ఇప్పించడం జరిగిందన్నారు. మండల అబివృద్ధికి సహకరించిన అదికారులు ప్రజాప్రతినిధులు ప్రాత్రికేయమిత్రులు శ్రేయాబిలాషులు ప్రజలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తేలియాజేశారు.



# అటు కొత్త చట్టాలు.. ఇటు కొత్త పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం.

తెలంగాణ హైకోర్టుకు నలుగురు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నియమితులయ్యారు. హైకోర్టులో న్యాయవాదులుగా ఉన్న ఎన్. రామచంద్రారెడ్డి, వి. జితేందర్ రావు, డి. అరుణ్ కుమార్, సయ్యద్ యాసర్ మమూన్ లను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరంతా హైకోర్టు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ పర్యవేక్షణలో విధులు నిర్వర్తించాలని ఉత్తర్వుల్లో వెల్లడించారు. అదేవిధంగా భారత న్యాయ సంహిత విధానంలో కొత్త చట్టాలు అమలు చేస్తున్న విషయం తెలిసిందే. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడి చేస్తే నూతన చట్టం ప్రకారం పడే శిక్షలు సంబంధించిన సెక్షన్లు పాతవి..186, 353, 332 కాగా వాటి స్థానంలో 221, 132, 121(1)..అమలులోకి రావడం కొత్త చట్టం లో మరో విశేషం. డ్యూటీలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే మూడు నెలల నుండి ఐదు సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్షలు, "ఫైన్" (జరిమానాలు) పడే సెక్షన్లు అందుబాటులోకి వచ్చాయి.

# కెప్టెన్ లేని షిప్ లా వున్న విశాఖ వైయస్సార్సీపీ

**అయోమయంలో నాయకులు**

**పక్క చూపులు చూస్తున్న నాయకులు,, కొంత మంది కార్పొరేటర్లు**

**సామాజిక మాధ్యమాల్లో టీడీపీ దురగాతల పై పోరాటం చేస్తున్న జగ నన్న అభిమానులు**



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,జూలై2,ఇటీవల జరిగిన లోక్సభ శాసనసభ ఎన్నికలలో ఘోర ఓటమి తరువాత విశాఖపట్నం మాత్రం క్యాడర్ చాలా మట్టుకు స్తబ్ధ గా వుంది,,పార్టీ నాయకుల జాడ ప్రజల మధ్య ఎక్కడ కనిపించడం లేదు,,కొంత మంది నాయకులు వేరే పార్టీలోకి ఎల్లి పోవడానికి సిద్ధంగా వున్నట్లుగా చాల మంది చెబుతున్నారు,,గతంలో జరిగిన జీవీఎంసీ ఎన్నికలలో వైఎస్సార్సీపీ తరపున పోటీచేసి గెలిచిన కొంతమంది కార్పొరేటర్లు టీడీపీ లోకి ఫిరయించడానికి సిద్దంగా వున్నారు అని కొంతమంది ప్రజలు చెబుతున్నారు,,తామంతా ఏంతో కష్టపడి పార్టీ విజయం కోసం పనిచేశామని కానీ పార్టీని గెలిపించుకోలేక పోయామని మీడియా ముందు తమ యొక్క విచారాన్ని వ్యక్తం చేశారు,,చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వం అధికారం లోకి వొచ్చి కనీసం నెల రోజులు కూడా అవ్వలేదని ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది అని తామంతా ప్రజలకోసం పోరాటం చెయ్యడానికి తద్వారా పార్టీ పటిష్టతకు సిద్దంగా ఉన్నామని కానీ తమను సంఘటితం ఐక్యం చేసే నాయకుడు లేరని అలాంటప్పుడు తామేమీ చేయలేమని చెబుతున్నారు,,మరి కొందరు కార్యకర్తలు కొన్నాళ్ళ పాటు కామ్ గా వుండడం మంచిది అని అభిప్రాయం తో వున్నట్లుగా చెబుతున్నారు,,మరి కొంతమంది కార్యకర్తల ఇవేవీ పట్టించుకోకుండా నాయకులతో సంభందం లేకుండా డిజిటల్ సామాజిక మాధ్యమాలలో టీడీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానల పై సందేశాలను విస్తరిస్తూ పార్టీ తిరిగి పటిష్టం అవ్వడం కోసం తమ వంతుగా కృషిచేస్తున్నారు,,తామంతా కలసికట్టుగా పనిచేసి కూటమి ప్రభుత్వ అక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి తిరిగి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తీసుకు వస్తామని వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరల ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెబుతున్నారు



# పట్టీసీమ ఎత్తిపోతలపధకం ధ్వారా గోదావరి జలాలు విడదాల

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి 03-07-2024ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పట్టిసీమ ఎత్తిపోతల పధకం ద్వారా బుధవారం ఉదయం గోదావరి జలాలను విడుదల చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు , జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, , ఐటిడిఏ పిఓ ఏం. సూర్యతేజ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి%బ% గద్దమనుగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కన్నా ని పరామర్శించిన జూలకంటి

జనసముద్రంన్యూస్, జూలై 3, పల్నాడు జిల్లా, మాచర్ల,ఇటీవల భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం వారి స్వగృహం నందు విశ్రాంతి తీసుకొంటున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ ని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## Msf శింగనమల నియోజకవర్గం అధ్యక్షుడు గా మిద్దె గణేష్



జన సముద్రం న్యూస్,03జూలై,నార్పల.మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మంత్రి సుదర్శన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో.సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడిగా నార్పల మండలానికి చెందిన మిద్దె గణేష్ నియమించి నియామక పత్రాన్ని అందజేసినఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏడవ తారీఖున జడ్జిమెంట రానున్నది కనుక ఎస్సీ వర్గీకరణ సంబరాలపై సిద్ధంగా ఉండాలని తెలియజేశారు అలాగే మాదిగ మాదిగ విద్యార్థుల పట్ల వారి బలవపేతానికి మనం ఎల్లవేళలా సిద్ధం గా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ మాదిగ మాదిగ విద్యార్థుల సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మురళి కృష్ణ, చందు, రాకేష్, కుల్లాయి స్వామి, పండు, బన్నీ, విజయ్ కుమార్, నవీన్ పాల్గొన్నారు



# ఘనంగా కూటమి కార్యకర్తలకు

# అభిమానులకు ఎమ్మెల్యే నల్లమిల్లి చేతుల మీదుగా సత్కారం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,జులై:03తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం ఎం.స్.ర్ పంక్షన్ హాల్ లో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఈ ఎలక్షన్ లో టిడిపి, జనసేన, బిజెపి,నాయకులు కార్యకర్తలు చేసిన సేవా మరువలేనిది అని వారందరికీ శిరషు వంచి అభివందనం చేస్తున్నాని మన కార్యకర్తలకు ఎ ఇబ్బంది వచ్చిన మీకు తోడుగా ఎల్లప్పుడు ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎప్పుడు తనతోడుగా ఉన్న సభ్యులను అయన సత్కరించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# ఏపీ డీజీపీ ని కలిసిన టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్

జనసముద్రంన్యూస్, జూలై 3, పల్నాడు జిల్లా, మాచర్ల.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీగా ఎన్నికైన ద్వారక తిరుమల రావు ని పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించిన అనంతరం గత 5 సంవత్సరాలలో పల్నాడు జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ లపై దాడులు, దౌర్జన్యాలు, మహిళపై అత్యాచారాలు చేసిన దానికి పల్నాడు జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన విచారణ చేపట్టి నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధితులకు కాంపెన్సేషన్ ఇప్పించాలని కోరారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదైతే ప్రభుత్వం నుండి బాధితులకు కాంపెన్సేషన్ కూడా ఇవ్వలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దానికి వెంటనే డిజిపి స్పందించి తప్పనిసరిగా బాధితులకు న్యాయం చేయడమే కాకుండా , నష్టపరిహారం కూడా ప్రభుత్వం నుండి వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.




# టీడీపీ సీనియర్ నాయకుని నూతన జెసిబి కి పూజా కార్యక్రమం

## -పాల్గొన్న జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి మరియు పట్లవీడు టీడీపీ కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూలై 3, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి, వెల్దుర్తి . అడిగొప్పులలో శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయం సన్నిధిలో పట్లవీడు టిడిపి సీనియర్ నేత బత్తుల అంకమ్మరావు నూతన జేసీబి కి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు . ఈ పూజా కార్యక్రమం లో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డీ సతీమణి శ్రీమతి శోభారాణి మరియు పలువురు పట్లవీడు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు .



# అతిసార వ్యాధి నియంత్రణ మరియు డెంగు వ్యతిరేక మహెూత్సవ కార్యక్రమం రివ్యూ మీటింగ్

జన సముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి) దొనకొండలో మండల అభివృద్ధి కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ అధ్యక్షతన డాక్టర్ కె. సునీత ఆధ్వర్యంలో జిల్లా అధికారి ఎస్ వి ఓ ఆఫీసర్ కృష్ణ మరియు సి హెచ్ ఓ విన్యాసమ్మ. ఎంఈఓ సాంబశివరావు. హెచ్ వి కె ప్రభావతి. మరియు ఎం పి ఏ ఎస్ ఎం ఫ్లెమింగ్ పంచాయతీ కార్యదర్శులు మరియు ఆశ వర్కర్లు అంగన్వాడి సూపర్వైజర్లు సుభాషిని. మరియు ఆదిలక్ష్మి. ఆధ్వర్యంలో అతిసార వ్యాధి నియంత్రణ మరియు డెంగు వ్యతిరేక మహెూత్సవ కార్యక్రమాన్ని గురించి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత గురించి పరిసరాలలో బ్లీచింగ్ చల్లించటం ఇంటిలోని పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేయడం క్లోరినేషన్ గురించి దోమతెరలు వాడడం డెంగ్యూ వ్యాధి యొక్క లక్షణాలు నీళ్ల విరోచనాలు డయేరియా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం పై ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిస్తే ఒకటో తేదీ నుంచి 30 వ తేదీ వరకు డెంగు వ్యతిరేక మహెూత్సవ కార్యక్రమాలను పరిసరాలు శుభ్రంగా ఉంచాలంటూ పలు అంశములపై చర్చించడం జరిగింది


జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం 04,జూలై,2024

# అల్లూరి సీతారామరాజు జన్మదినాన్ని జయప్రదం చేద్దాం

## రైల్వే కోడూరు నియోజక వర్గం క్షత్రియ సంఘం నాయకులు పిలుపు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జులై 3 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణమునందుమన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి.. మహనీయుడు స్వతంత్ర సమర యోధుడు బ్రిటిష్ వారిని ఎదిరించి ముచ్చుమటలు పట్టించిన మన్యం వీరుడు ఈ అల్లూరి సీతారామరాజు రేపు అనగా4/7/2024 ఉదయం 9 గంటలకిరైల్వేకోడూరునియోజకవర్గంలోనినియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మన్యం వీరిని జయంతి సంబరాలు భారీ ఎత్తున జరుగుతాయని క్షత్రియ సంఘ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసి..ఆక్షత్రియ మహావీరుధు అల్లూరి సీతారామరాజును అందరూఘనంగాస్మరించుకోవాలని తెలియజేయడమైందని చెప్పుకొచ్చారు.




నియోజకవర్గంలోనే అల్లూరి సీతారామరాజు అభిమానులు రేపు 9 గంటలకి అల్లూరి విగ్రహం వద్దకు రావాలని కోరుకుంటున్నాము అంటూ క్షత్రియ సంఘం నాయకులు తెలియజేశారు..

# ఏలూరు మాగంటి వారి వీధి లో డెంగు జ్వరాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 3 డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు ఆందోళన చందనవసరం లేదని కానీ అప్రమత్తంగా ఉండాలని జ్వరాలను అశ్రద్ధ చేయరాదని, వైద్యులు చే పరీక్షించుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు మాగంటి వారి వీధిలో" డెంగు వ్యతిరేక మాసొస్తవ" కార్యక్రమంలో భాగంగా ప్రజలకు డెంగ్యూ జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తూ డెంగ్యూ దోమ ఆడ ఈడిస్ దోమ మన గృహాలు గృహ బయట ఉండే మంచినీటి నిలవ ప్రాంతాలైన తొట్టెలు మూతలు లేని బావులు, డ్రమ్ములు రుబ్బిరోళ్లు, పోలకుండీలు ఫ్లవర్ వాసులు అలాగే వర్షాకాలంలో వర్షం నీరు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉంటుంది కాబట్టి వర్షం నిల్వ ప్రాంతాల్లో డెంగ్యూ దోమ ఆవాసాలు ఏర్పరచుకుంటాయి కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి నీటినిల్వ ప్రాంతాలైనటువంటి తొట్టెలు కడుక్కుని మూతలు పెట్టుకోవాలని వర్షపు నీటి నిలువ ప్రాంతాల్లో వాడేసిన ఇంజన్ ఆయిల్ లేక మట్టితో పూడ్చుకోవాలని, క్విజ్ వెనక బాక్సులో స్పాంజ్ గాని క్లాత్ గాని ఉంచి వారానికోసారి, రెండు సార్లు పిండుకోవాలని డెంగ్యూ దోమ పగటిపూట కూడుతుంది కాబట్టి ఇల్లు ఊడ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఆశ, ఆరోగ్య కార్యకర్తలతో మూడు టీములుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి డెంగ్యూ దోమలపై ప్రజలకు అవగాహన కల్పించారు, దోమ లార్వాలను అరికట్టినట్లయితే చాలావరకు డెంగు జ్వరాలు తగ్గుతాయి కాబట్టి సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు దోమ లార్వాలను సోదాహరణగా చూపించి అవగాహన కలిగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు సిహెచ్ రమేష్ బాబు శానిటేషన్ సెక్రటరీ రాంబాబుఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# బ్రమ్మ నాయుడు వెలమ సేవా సంఘం నూతన కమిటి ఎన్నిక

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,జులై:03

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో అనపర్తి, మండపేట నియోజకవర్గం ల శ్రీ బ్రమ్మనాయుడు వెలమ సేవా సంక్షేమ సంఘము నూతన కమిటీ ని రెండు నియోజకవర్గ గ్రామాల వెలమ సోదరుల సమక్షంలో ఎన్నికోవడం జరిగింది.

అధ్యక్షులుగా కర్రి శ్రీనివాసరావు,
ఉపాధ్యక్షులుగా నౌడు వెంకట రమణ,గేదెల వీరబాబు,
సెక్రటరీగా కొల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలుగా చప్పా శ్రీనివాస్,భోజంకి శివరామ కృష్ణ,ట్రెజరర్ గా సబ్బారపు సూర్యనారాయణ మరియూ ప్రతి గ్రామం నుండి ఒక్కొక్క మెంబర్ ను ఎన్నికోవడం జరిగింది ఈసందర్భంగా అధ్యక్షులు కర్రి శ్రీను మాట్లాడుతూ ప్రతి వెలమ సోదరుడికి ఏ కష్టమొచ్చిన అన్నివిధాలా ఆదుకుంటామని



అంతే కాకుండా సాటి కులస్తులు ఎవరు వచ్చిన వారి సహాయం తీసుకుంటూ వారికి తగిన సహాయం చేసుకుంటూ ముందుకు కొనసాగుతాము అని అన్నారు.
ఈ కార్యక్రమం లో రెండు నియోజకవర్గం ల వెలమ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ కి చింతూరు, వి ఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల ఆదివాసీల సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన ఆదివాసీ నాయకులు



జన సముద్రం న్యూస్ చింతూరు 03 జులై 24

గౌరవ ASR జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ ని కోరిన ప్రధానంశాలు
1) పోడు భూమి అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలి
2) యువతకు ఉపాధి నిమ్మితం వై టి సి బిల్డింగ్ నిర్మించాలి 3) యువతకు స్వయం ఉపాధి కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ నిర్మించాలి 4) రైతుల ధాన్యం స్టోరేజ్ కోసం నాబార్డ్ ద్వారా కోల్డ్ స్టోరేజ్ బిల్డింగ్ నిర్మించాలి 5) యువతకు ఉపాధి కోసం ఆదివాసీ స్పెషల్ పోలీస్ బేటాలియన్ నిర్మించాలి, 1/70 చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి, జి వో నెం 3 ని మరల పునరుద్దరణ చేయుటకు కృషి చేయాలి,చింతూరు మండలాన్ని పర్యాటక కేంద్రం గా మార్చి ఏ పి టూరిజం హోటల్ నిర్మించాలి ఆదివాసీ కళా, ఆదివాసీ సంప్రదాయాల కోసం ఆదివాసీ మ్యూజియం నిర్మించాలి, ఈ రోజు చింతూరు ఐ టి డి ఏ కార్యాలయంలో, చింతూరు, వి ఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల ఆదివాసీల సమస్యలపై అల్లూరి జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ కి వినతి పత్రం ఇచ్చిన ఆదివాసీ నాయకులు అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి ఆదివాసీ యువత అధివృద్ధి కీ పూర్తిగా సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బాడిశ బిక్షం దొర, తుర్రం సుబ్బయ్య నాలుగు మండలాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధ తో పురుగు మందు తాగి యువకుడు మృతి

జనసముద్రంన్యూస్, జూలై 3,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.

అప్పుల బాధతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని శ్రీరాంపురంతండా గ్రామంలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే... శ్రీరాంపురం తండా గ్రామానికి చెందిన జఠావత్ బాలునాయక్ అనే యువ రైతు (35సం.లు ) అప్పుల బాధతో బుధవారం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య , 8నెలల బాబు మరియు 4సం.ల పాప ఉన్నారు. ఇతని మరణం తో కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. పిల్లలు అనాధలుగా మిగిలి పోయారు . మృతదేహాన్ని పోస్టుమార్టం మార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.



# కల్కి సినిమా విలన్ మాదిరి..గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని పీల్చి పిప్పి చేసింది:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- విద్యాశాఖ అధికారులు.... ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము**
**- గత ప్రభుత్వం సర్వనాశనం చేసిన విద్యావ్యవస్థను....**
**- మనమందరం కలిసి బాగు చేసుకోవాలి.....**
**- గుడివాడలో ఆదర్శవంతమైన పాఠశాలలను రూపొందిస్తాం**

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జులై. 03.

గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు మరియు గుడివాడ నియోజకవర్గ పరిధిలోని.... మున్సిపల్... జిల్లా పరిషత్.... ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా విద్యాశాఖ అధికారులు నోట్ పుస్తకాలు అందజేసి ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సరిపడా టెక్స్ట్ బుక్స్ వచ్చాయని.... సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో..... ఉన్నవారినే సర్దుబాటు చేసి పాఠ్యాంశాలు బోధిస్తున్నామని డివైఈవో పద్మ రాణి ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తెలియజేశారు. అనంతరం పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య.... గత పదవ తరగతి పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణత శాతం..పాఠశాలల్లోని సమస్యలను.... పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులను అడిగి ఎమ్మెల్యే రాము తెలుసుకున్నారు. నేడు తన దృష్టికి వచ్చిన సమస్యలపరిష్కారానికికృషిచేస్తానని ప్రధానోపాధ్యాయులకు ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు.



గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవో ద్వారా విద్యార్థులకే కాక విద్యావ్యవస్థకు ఎంతో నష్టం జరుగుతుందని..ప్రధానంగాఎలిమెంటరీవిద్యావ్యవస్థ సర్వ నాశనం అవుతుందని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గత చేతకానీ ప్రభుత్వ విధానాలతో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చేస్తున్న కృషిలో ప్రజలందరూ చైతన్యవంతులై భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం మాది రాచరికంలా వ్యవహరించకుండా.....ఎన్డీఏకూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయ వర్గాలను గౌరవిస్తూ కేవలం విద్యావసరాలకు తప్ప... ఇతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగించమని ఎమ్మెల్యే రాము తెలియజేశారు.గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేసుకోవడంలో.... ఉపాధ్యాయులు..తల్లిదండ్రులుకూడాభాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. పాఠశాలలకు కావలసిన వసతులను సమకూర్చే బాధ్యత నాదని.... మనమందరం కలిసి విద్యా వ్యవస్థను బాగు చేసుకుందామని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు.... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంత వెతికినా గత ప్రభుత్వం నాశనం చేసిన వ్యవస్థల లోతు ఇంకా పేరుగుతూనే ఉందని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు.... చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కుటమి ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.

సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ ఎంఈఓలు విజయ్ కుమార్, బాలాజీ,నందివాడ మండల ఎంఈఓ లు డేవిడ్ రత్నరాజు, డి శ్రీనివాస్,గుడ్లవల్లేరు మండల ఎంఈఓలు జి గోపాలరావు. జగన్మోహనరావు, కార్యదర్శి షేక్ జాన్ సాహెబ్ ప్రభుత్వ... మున్సిపల్.జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బలభద్రపురంలో కూటమి పార్టి నియోజకవర్గ అభినందన సభ

## సభ పాల్గొన్న టిడిపి,జనసేన,ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు

జనసముద్రం న్యూస్: బిక్కవోలు, జులై:03

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం ఎమ్మెస్.ఆర్ పంక్షన్ హాల్ లో కూటమి కార్యకర్తల అనపర్తి నియోజకవర్గ అభినందన సభ ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల ముందు నుంచి టిడిపి,జనసేన,ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తాను ఎమ్మెల్యే గా గెలవడానికి,అలానే కూటమి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఏంతో కృషి చేసారుని,ప్రతి ఒక్కరూ సైనికుల లా పనిచేసి విజయం సాధించేలా చేసారుని, వారు పడిన కష్టానికిశిరస్సువంచి నమస్కారాలు తెలియజేస్తున్నా అని,అలానే కార్యకర్తలుకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానుని అని అన్నారు.ప్రజలుకు స్వపరిపాలన అందించడంలో అందరూ కలిసి కట్టుగా ముందుకు పోదాముని,ప్రతి ఒక్క కార్యకర్త తలఎత్తుకునే విధంగా పరిపాలన ఉండబోతుందిని అన్నారు.
ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలును,



నాయకులును ఎమ్మెల్యే సన్మానించారు.
అనపర్తి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ శివకృష్ణంరాజు, గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయ కర్త రావడ నాగు,తూర్పుగోదావరి జిల్లా తెలుగురైతుకార్యదర్శిసుబ్బారెడ్డి,అనపర్తినియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ వెంకటరెడ్డి,
అనపర్తిఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి వ్యక్తిగత సిబ్బంది కడలి జగదీష్, పువ్వల వెంకటేష్ లను ఈసందర్భంగా సత్కారించారు.
అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు.
ఈసందర్భంగాకార్యకర్తలుపెద్దఎత్తునరామకృష్ణారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేసారు.
ఈకార్యక్రమంలోపెద్ద ఎత్తున అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు,మహిళ నాయకురాళ్ళు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# మహిళలకుఇంటి వద్దనే పని కల్పించి వలస వెళ్లకుండా కాపాడుకుందాం

జనసముద్రం న్యూస్ 03 జూలై

గ్రామ పల్లె లో జీవిస్తున్న మహిళలు అక్కడే ఉండి అభివృద్ధి అవ్వాలంటే రాష్ట్రంలో ఎక్కడైనా జీవన ఉపాధి సమస్యగా ఉన్న మహిళలకు ఇంటి వద్దనే పనులు చేసుకుని నెల నెల ఆదాయం కల్పించేలా ఆలోచన చేయాలి ఆ ఆలోచనతోనే ఎం వి ఆర్ గ్రూప్ స్మాల్ స్కేల్ యూనిట్స్ వారు ఇంటి వద్దనే పని వర్క ఫ్రమ్ హోమ్. మహిళలకు చేతి వృత్తి పని పై అనుభవం ఉన్నవారికి లేదా టైలరింగ్ అప్పడాలు వడియాలు తయారీ పుట్టగొడుగుల తయారీ మగ్గం వర్క్ లు ఎంబ్రాయిడింగ్ పూసల దండలు అగరబత్తి ధూప్ స్టిక్స్ పేపర్ ప్లేట్స్ పేపర్ కవర్లు ప్లాస్టిక్ పూలదండలు తయారీ ఇటువంటి




మొదలగు సూక్ష్మ చిన్న తరహా గృహ పరిశ్రమలపై శిక్షల కల్పించి ఇంటి వద్దనే ఉపాధి కల్పనగా ఇంటి వద్ద పని చేసే మెటీరియల్స్ ఇచ్చి చేసే పనికి తగ్గట్టు నెల నెల ఆదాయం వచ్చేలా ఎంవిఆర్ గ్రూప్ సమస్త రాష్ట్రంలో ఎక్కడైనా వారి గృహంలోనే యూనిట్స్ గా స్థాపించి ఎవరికి వారు స్వయం ఉపాధిగా పని చేసుకుని జీవన ఉపాధి సాగించేలా కల్పించాలని ఆలోచన అని సమస్త అధినేత మొల్లేటి వెంకటరావు గారు తెలియజేశారు.
ఈ శిక్షణలో పని కల్పించే వాటిలో ఎవరైనా ఎక్కడైనా రాష్ట్రంలో గ్రామ పల్లెల్లో ఈ ఉచిత శిక్షణ ఉపాధి కల్పన ఇంటి వద్ద పని కావాల్సిన వారు ఈ ఫోన్ నెంబర్స్ని8121729363,7287804086. www.MvrWorks.com ని సంప్రదించవచ్చని యమ్ వి ఆర్ స్మాల్ స్కేల్ యూనిట్స్ సమస్త అధినేత మొల్లేటి వెంకట్రావు గారు తెలియజేశారు.

# కాంగ్రెస్ నాయకుల బొమ్మలు గీసే కళాకారులు లేరా..?

## రవి గాంచని చోట కవులు, కళాకారులు గాంచును.. అనే నానుడి కి నాంది పలకాలి.

జనసముద్రంన్యూస్,3 జూలై
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట (టౌన్) లో ఎంతోమంది కళాకారులు ఉన్నారు.
గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వంలో మాజీ మంత్రుల ఫోటోలు,యం.యల్.ఎ, జిల్లా స్థాయి అధికారుల ఫోటోలను, చిత్రాలను కష్టపడి గీసిన కళాకారులు వారి నైపుణ్యాలు ప్రస్తుతం గోచరించడం లేదు.
నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికినీ కనీసం ఏ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే బొమ్మ, మంత్రుల బొమ్మలను, అధికారుల బొమ్మలు గీసిన నాధుడే కరువయ్యారు.
కాంగ్రెస్ నాయకుల బొమ్మలు, చిత్రాలు గీసేందుకు దైలమాలకు గురవుతూ.. ఉండడం విశేషంగా ఉందని ఈ విషయమై జమ్మికుంట (టౌన్) లో చర్చనీయాంశంగా మారింది.



ఏదిఏమైనప్పటికినీహుజురాబాద్ నియోజకవర్గంలో భాగమైన జమ్మికుంట (టౌన్) లోని కళాకారులను కాంగ్రెస్ప్రభుత్వం కంటికి రెప్పలా చూసుకోవాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని సామాజిక కార్యకర్తలు, సామాజిక విశ్లేషకులు, మేధావి వర్గాలుతమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. రవి గాంచని చోట కవులు, కళాకారులు గాంచును అన్నట్లు గా వారి ప్రతిభను, సామర్థ్యములను



గుర్తించి ప్రతి యేట తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున "రవీంద్ర భారతి" వేదిక గా సన్మాణాలు, శాలువులను, మెమొంటోలను అందించేందుకు ప్రభుత్వం తగు విధంగా సన్నాహాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కవులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాల నాయకులు "డిమాండ్" చేస్తున్నారు.

# వైసీపీ పాలనలో గ్రామాల నుంచి నిధులు మళ్లింపు..

**- తప్పితే సర్పంచులకు ఇచ్చింది లేదు**
**- ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు..**
**- కనీసం ప్రజల నుంచి ఎన్నికయిన వారికి అధికారాలను దూరం చేశారు.**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 3 జనసముద్రం న్యూస్ అమరావతి రాజధాని:

'గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేక అల్లాడాయి. పంచాయతీలకు రావాల్సిన నిధులు వాటికి సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం ఇవ్వలేదు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింద'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత అయిదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు గత పాలనలో అందలేదన్నారు. పంచాయతీ రాజ్ సమీక్షలు చేస్తున్నప్పుడు అధికారులు చెబుతున్న మాటలు వింటే పాలనపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం చూసి వేదన కలుగుతుందన్నారు. పంచాయతీలకు రావల్సిన నిధులపై దృష్టి పెడతామన్నారు. కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా అధికారులతో వివిధ శాఖలపై సమీక్షలను ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేశారు. సుమారు నాలుగు గంటలపాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన పరిధిలోని శాఖలపై విడివిడిగా సమీక్షించారు. సమీక్ష అనంతరం **శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీడియాతో మాట్లాడారు.**

ఈసందర్భంగా శ్రీపవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పంచాయతీలకు నిధులు అందకపోతే పనులు చేసేందుకు అవకాశం ఉండదు. కొన్ని పంచాయతీలు కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలి. అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు పంచాయతీలను అభివృద్ధి పథంలో నడుపుతాయి. గత వైసీపీ పాలనలో పంచాయతీలకు ఏ వైపు నుంచి నిధులు రాలేదు. ఫలితంగా గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. కనీసం ప్రజల నుంచి ఎన్నికయిన వారికి అధికారాలను దూరం చేశారు.

లి రాష్ట్రంలో ఏ పంచాయతీకి కూడా రావాల్సిన వాటాలు అందలేదు. దీంతో మొత్తం వ్యవస్థ నాశనం అయ్యే పరిస్థితి వచ్చింది. అధికారులను దీనిపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయమని ఇప్పటికే ఆదేశించాను. పంచాయతీలకు ఏ శాఖ నుంచి ఏ తరహా వాటాలు అందాల్సి ఉంటుంది. వాటి వసూలు పక్కాగా జరగడానికి ఏం చేయాలి అన్న విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. మొదట పంచాయతీ వ్యవస్థ బలోపేతం చేయాలి. ఆర్థికంగానూ ముందుకు తీసుకెళ్లాలి. పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి అవసరం. అప్పుడే గ్రామాల్లో అనుకున్న పనులు జరుగుతాయి. దీని కోసం ప్రభుత్వం దృష్టి పెడుతుంది. పంచాయతీలకు న్యాయబద్ధంగా అందాల్సిన నిధులు, వాటాలు తీసుకువచ్చేలా చూస్తాం. వైసీపీ హయాంలో గ్రామాల నుంచి సహజ సంపదలు దోచుకున్నారు తప్పితే పంచాయతీలకు రూపాయి విదల్చలేదు.

**జల్ జీవన్ మిషన్ నిధులతో అన్ని గ్రామాలకూ రక్షిత మంచి నీరు**

గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే జల్ జీవన్ మిషన్ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు. ఫలితంగా నిధులు ఆగిపోయాయి. జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరం అయిన నిధులు ఉన్నాయి. నిధుల లభ్యత, మ్యాచింగ్ గ్రాంట్లకు ఎంత ఇవ్వాలి అనే విషయాలపై చర్చిస్తాం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. దీనిపై ఓ ప్రణాళికతో ముందడుగు వేస్తాం. సమీక్షలు చేస్తున్నపుడు జల్ జీవన్ మిషన్ ను ఉపయోగించుకొని రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై మరింత దృష్టి పెడతాం.

# పేరుకేమో.. వైసీపీ ఇంటర్నేషనల్ బస్సు షెల్టర్...! రైల్వే కోడూరు టోల్ గేట్ వద్ద..?

**- ఫారెస్ట్ క్వార్టర్స్ లో జీవనం సాగిస్తున్న వారికి... దుర్వాసన...! దోమల పోటు..!! అనారోగ్య పాలు అవడం..**
**- చెయ్యి అందించిన వారిని..! చేయి నరకడం అంటే...? ముందున్న వైసీపీ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య...**
**- సెప్టిక్ ట్యాంక్ నిండి.. ఫారెస్ట్ క్వార్టర్స్ లోకి, మూడు నెలలుగా సెప్టిక్ ట్యాంక్ లోని నీరు పోతూ ఉంటే పట్టించుకునే నాథుడే లేడు..**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 3 జనసముద్రం న్యూస్:–

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు పట్టణమునందు టోల్గేట్ సమిపాన ఉన్న బస్ షెల్టర్ (బస్టాండు) రామ్ రెడ్డి ద్వజారెడ్డి వైస్ ఎంపీపీ అను పేరు గల బస్సు సెల్ టవర్...!

వీటిని కట్టడానికి ఇంజనీరు ఏ విధమైన ఎస్టిమేషన్ తో బాత్రూములు కట్టించాడో... ఆ బాత్రూం లోకి సరిపడే అంతా స్టోరేజ్ గుంతలు. (సెప్టిక్ ట్యాంక్) ఎంత లోతు, ఎంత పొడవు ఉండాలి, దాని స్టోరేజ్ ఎంత పడుతుంది. అనే అవగాహన తెలియకుండా కట్టడం.. కట్టిన కొద్ది రోజులకే ఆ గుంతల నుండి వెనక వైపు నుంచి దగ్గర దగ్గరగా 100 మీటర్ల వరకు ఈ మురికి నీరు ఫారెస్ట్ క్వార్టర్స్ ఇళ్ల వద్దకు కాలవ లాగా పోతూ ఉండడంతో. అక్కడ జీవనం ఉంటున్న అటవీ శాఖ ఉద్యోగస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.. ఆ వాసనకు తట్టుకోలేక రెండు మూడు కోటర్స్ లో ఖాళీ చేసి అద్దెఇళ్లలోఉంటున్నట్లుకొంతమందిచెప్పుకొస్తున్నారు.

మా కోటర్స్ కి నాలుగు వైపులా ప్రహరీని నిర్మించుకొనిపరిశుభ్రంగా ఉంచుకొని ప్రశాంతమైన వాతావరణంలో అటవీ శాఖ ఎంప్లాయిస్ కుటుంబాలు, ఈ క్వార్టర్స్ లో జీవనం సాగిస్తూ ఉన్నాము. కానీ ఆ బస్సు షెల్టర్ బాత్రూం గుంతలు పెట్టిన తర్వాత మా కోటర్స్ కి ప్రశాంతత లేకుండా పోయినది, మా క్వార్టర్స్ వైపు వస్తున్న ఆ మురికి నీటిలో పందులు జలకాలాటలాడుతూ ఉంటే ఆ దుర్వాసనతో మేము తట్టుకోలేక బయట రోడ్లపైకి రావాల్సి వస్తున్నది ఈ విషయాన్ని ఎవరికీ చెప్పుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నారు అంటూ అక్కడక్కడ గుసగుసలు వినబడుతునాయు.

అంతేకాక రెండున్నర సెంటు స్థలములో బాత్రూములు కట్టిస్తాము ప్రయాణికులు అని అర్జీ పెట్టుకున్న మాజీ వైకాపా ఎమ్మెల్యే.. తన రాజకీయ బలముతో తన అనుచరులతో ఐదు సెంట్లు ఆక్రమించి.. వైయస్సార్ సిపి పార్టీ ఇంటర్నేషనల్ బస్సు షెల్టర్ లాగా... హంగామా చూపించి పిల్లర్లు వేసి, ఆ బస్సు షెల్టర్ పైన కూడా కాంప్లెక్స్ కట్టుకోవాలని ఆ బస్సు షెల్టర్ పైభాగాన్ని కూడా వైసీపీ నాయకుడు ఆకుపై చేసుకోవాలని అందుకే తన సొంత డబ్బులతో కట్టించానని వైసీపీ పార్టీ వాళ్లే చెప్పుకుంటూ ఉన్నారని.. అక్కడక్కడ గుసగుసలు వినబడుతున్నది. అధికారంలో ఉన్నప్పుడు మరోసారి మళ్ళి. మాజీ వైసీపీ ఎమ్మెల్యే అటవీ శాఖ వారికి అర్జీ పెడుతూ. ఇప్పుడు మీరు రెండున్నర సెంటి ఇచ్చారు, దానికి తోడు మరో రెండు అన్నారు సెంటి ఇవ్వండి అంటూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి అర్జీలు పెట్టుకోవడం చేశారని వినికిడి..ఇప్పుడు ఇచ్చిన దానికే మా క్వార్టర్స్ లోకి బాత్రూము మరియు లెటిన్ నీళ్లు వదలడం జరిగినది. ఇంకా ఇస్తే మా కోటర్స్ ని ఖాళీ చేయిస్తారేమో అని భయపడి పరిమిషన్ ఇవ్వలేదని కొంతమంది మేధావులు. వారి వైసీపీ వారే అక్కడక్కడ చెప్పుకుంటున్నారని వినికిడి, అంతేకాక వీళ్ళు ప్రజల పేరు చెప్పుకొని ఏం చేయాలనుకుంటున్నారో రైల్వే కోడూరు లోని ప్రజలకు ఏం మేలు చేస్తున్నారో "దోచుకోవడం దాచుకోవడం" తప్ప అంటూ కోడూరు నియోజక వర్గం ప్రజలు, నాయకులు, విశ్లేషకులు, అక్కడక్కడ చెప్పుకుంటున్నారని గుసగుసలు, వినపడుతున్నాయి.

# రేపటి భారత్ బంద్ ను విజయవంతం చేయండి :ఎన్ఎస్యుఐ విజ్ఞప్తి

హుజురాబాద్ జూలై 3:

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ,అవకతవకలపై ఈ నెల 4వ తేదీన భారత్ బంద్ కు ప్రతిపక్షాలు పిలుపునిచ్చాయని అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతనికి కృషి చేయాలని ఎన్ఎస్యుఐ నాయకులు బుధవారం పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్వర్యంలో బంద్ ని సక్సెస్ చేయాలనీ(NSUI -SFI - AISF - PDSU -VJS-AIPSU- PYC- DYFI-AIYF- PYL-YJS) కోరారు. ఇందులో భాగంగా NSUI రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు రేపు 4న రోజున బంద్ కి పిలుపునివ్వడం జరిగిందనీ NSUI జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్ మరియు కార్యదర్శి పల్నాటి అభిలాష్ తెలిపారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, NTA సంస్థ నిర్వహణ లోపం పేపర్ అమ్ముకోవడంపై కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు చాలా బాధాకరమన్నారు. నీట్ పరీక్ష రాసిన 24లక్ష మంది విద్యార్థులకు న్యాయం చేయడంతో పాటు రానున్న రోజులో ఇలాంటి తప్పిదాలు జరుగకుండా చేయాలన్నారు. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళి



నిర్వహించాలని, అలాగే NTA నీ రద్దు చేసి విద్యార్థుల నమ్మకాని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడంపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయన్నారు. ఎందుకంటే జూన్ 14న విడుదల కావాల్సిన నీట్ రిజల్ట్స్ జూన్ 4వ తేదీ విడుదల చేశారన్నారు. అంటే 10 రోజుల ముందే అంది కూడా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల రోజు ఎన్నికల ఫలితాల రోజైతే ఎవరు గ్రహించరని అనుకున్నారన్నారు. కానీ అంత కంటే ముందే పేపర్ లికేజీ అనుమానం, విద్యార్థుల మార్క్స్ చూశాక మరింతగా మారిందన్నారు. దీంతో పేపర్ లీకేజీ అయిందని రుజువైందన్నారు. స్వయంగా పేపర్ లీకేజీ పై ఎంక్వయిరీ చేస్తామని చెప్పారు అంటే పేపర్ లీకేజీ అయినట్లే కాద మరి ఎందుకు రద్దు చేయడం లేదనీ పేర్కొన్నారు. ఇప్పుడు ఇదొక్కటే కాదు రానున్న యూపీఎస్సీ పరీక్షల పై కూడా విద్యార్థులకు, తల్లితండ్రులకు అనుమానాలు వస్తాయన్నారు.

నమ్మకం కలిగించాలంటే తప్పకుండా నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లి నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నిర్వహించిన ఏజెన్సీ NTA నీ రద్దు చేయాలనీ, అలా చేసే అంత వరకు అందరం కలిసి పోరాటం చేస్తామన్నారు.

నాయ్యంజరిగే వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందనీ దానికిగాను ఎన్ని పోరాటాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామన్నారు. రేపు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్కూల్స్,కళాశాలలు, స్వచ్ఛందంగా యాజమాన్యాలు సహకరించి బంద్ ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోNSUI కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్, NSUI కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ తో పాటు నాయకులు సోహేల్, శివ,నాగరాజు,వంశి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# బీబీనగర్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 03,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ఓట్ డోర్ జీమ్,యువత బిల్డింగ్ మరియు అంగన్వాడి కేంద్రం మున్నూరు కాపు కమ్యూనిటీ భవనం దాదాపుగా 23 లక్షల రూపాయలతో ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి యువత ఆరోగ్యంగా ఏ ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలి అంటే ముందు వ్యాయామం చాలా అవసరం అని అన్నారు. దీనితోపాటు యువతకు బిల్డింగ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అంగన్వాడి,కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్



రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మల్లగారి శ్రీనివాస్,సంధిగారి బసవయ్య,కాసుల ఆంజనేయులు గౌడ్,నాయకులు పంజాల పెంటయ్య గౌడ్,దండెంప్రభాకర్,పిట్టల శ్రీనివాస్,సోమ శివకుమార్, ఉప్పలంచి శ్రీకాంత్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి కల్పించాలి




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ జనసముద్రం న్యూస్ జులై 3

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆరోపించాడు. గత ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పి తొమ్మిది సంవత్సరాలు నిరుద్యోగులతో ఆడుకుందని అన్నారు.

కనీసం ఈ ప్రభుత్వమైనా నిరుద్యోగ భృతి కల్పిస్తుంది అనుకుంటే నిరుద్యోగులకు నిరాశే మిగిలింద ని అన్నారు. ఈ మేరకు BJYM జిల్లా కోశాధికారి మధు, మండల ప్రధానకార్యదర్శి బాబులు ఎమ్మార్వో మన్నన్ కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాచర్ల అశోక్, బిజెపి సంగాయపల్లి అధ్యక్షుడు నవీన్ లు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టకు హాజరైన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు

జనసముద్రం న్యూస్ జులై 3:

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని తాండూర్ గ్రామంలోని కొత్త గుడిసెలు సమీపంలోని పోచమ్మ గుడిలో నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాండూర్ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కొండు అంజిబాబు సతీమణి శ్రావణి మరియు కుటుంబ సభ్యులు కృష్ణవేణిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ తాండూరు గ్రామపంచాయతీ లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలైనా తాము తప్పకుండా హాజరవుతామని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కొండు అంజిబాబును ఆదరించినట్లుగానే వారి సతీమణి ని కుటుంబ సభ్యులను ఆదరిస్తున్నందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పెర్క రాజన్న, మద్దిబోయిన గోపాల్, రంజిత్,శ్రీకాంత్, ఎల్ఐసి ఏజెంట్ వనమాల కైలాసం, ఆత్మరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ జనసముద్రం న్యూస్ జులై 3

ధరణిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెదక్ ఆర్డిఓ రమాదేవి ఎమ్మార్వో మాన్నాన్ కు సూచించారు. బుధవారం చిన్న శంకరంపేట లోని ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆమె పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు కుల ఆదాయ సర్టిఫికెట్లను త్వరితగతిన అందించాలని అన్నారు. ధరణిపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి త్వరగా మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయంలో రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ ఎమ్మార్వో మహేందర్ గౌడ్, ఆర్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా నివాళులు




జనసముద్రం న్యూస్ జులై 3

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని తాండూరు మండలం కొత్త పెల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమల సంగీతరావు అకాల మరణం చాలా బాధాకరమైన విషయం అని కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించిన మహా నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ స్వగృహం నందు సంతాపం తెలపడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

సంగీతరావు భౌతికాయానికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మామిడాల రాజేశం,పేరం శ్రీనివాస్, సూరం దామోదర్,షేక్ అహ్మద్, తోట శ్రీనివాస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram